# యాదగిరిగుట్టలో భక్తుల కోలాహలం

- వైభవంగా లక్ష పుష్పార్చన



యాదగిరిగుట్ట ప్రధానాలయంలో క్యూలో భక్తులు

యాదగిరిగుట్ట, జూన్ 2 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ఆదివారం భక్తుల కోలాహలం నెలకొన్నది. వేసవి సెలవులు ముగుస్తుండటంతో పంచనార సింహుడుని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఎక్కడ చూసినా భక్తులే దర్శనమిచ్చారు. స్వామివారి ధర్మ దర్శనానికి 3 గంటలు, వీవీఐపీ దర్శనానికి 2 గంటల సమయం పట్టినట్లు భక్తులు వెల్లడించారు. ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని సుమారు 2 గంటలపాటు లక్ష పుష్పార్చన నిర్వహించారు. తెల్లవారుజామునే ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపారు. అనంతరం తిరువారాధన జరిపి ఉదయం ఆరగింపు చేపట్టారు. ప్రధానాలయంలో స్వామి, అమ్మవార్లకు నిజాభిషేకం జరిపారు. తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయస్వామికి సహస్రనామార్చన చేపట్టి భక్తులకు స్వామి, అమ్మవార్ల దర్శన భాగ్యం కల్పించారు. ప్రధానాలయ వెలుపలి ప్రాకార మండపంలోని కల్యాణ మండపంలో సుదర్శన ఆళ్వారులను కొలుస్తూ హవనం జరిపారు. స్వామి, అమ్మవార్లను ముస్తాబు చేసి గజవాహనంపై వేంచేపు చేసి వెలుపలి ప్రాకార మండపంలో ఊరేగించారు. నిత్య తిరుకల్యాణోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు పలు దఫాలుగా సువర్ణ పుష్పార్చనలు చేశారు. సాయంత్రం స్వామివారికి తిరువీధి, దర్బార్ సేవలు, అమ్మవారికి ఊంజల్ సేవ నిర్వహించారు. రాత్రి స్వామివారికి తిరువారాధన చేపట్టి తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయ స్వామికి సహస్రనామార్చన జరిపారు. సుమారు 58 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. అన్ని విభాగాలు కలిపి ఆలయ ఖజానాకు రూ.78,59,736ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈఓ భాస్కర్‌రావు తెలిపారు. అలాగే ప్రతి మంగళవారం సాయంత్రం 5 నుంచి 5:30 గంటల వరకు యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన భక్తులకు గర్భాలయంలో స్వామివారి ఉచిత దర్శనం కల్పించనున్నట్లు చెప్పారు. సంప్రదాయ వస్త్రాలు ధరించి పట్టణ చిరునామా కార్డుతో వచ్చిన వారికి మాత్రమే స్వామివారిని దర్శించుకునే వీలు కల్పిస్తామని తెలిపారు. కాగా, సాయంత్రానికి బదులు ఉదయం 7 గంటల సమయంలోనే దర్శనం కల్పించాలని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య డిమాండ్ చేశారు. ప్రతి ఒక్కరూ సంప్రదాయ దుస్తులు కొనుగోలు చేసే పరిస్థితి ఉండదని, మినహాయింపు ఇవ్వాలని ఈఓకు విజ్ఞప్తి చేశారు.

# దశాబ్ది ఉత్సవాల్లో బీఆర్‌ఎస్ నాయకులు

తుర్కపల్లి, జూన్ 2 : హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆదివారం నిర్వహించిన దశాబ్ది ఉత్సవాలకు మండల బీఆర్‌ఎస్ నాయకులు తరలివెళ్లారు. మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డితో కలిసి దశాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్నారు. తరలిన వారిలో జడ్పీ వైస్ చైర్మన్ బీకూనాయక్, ఎంపీపీ భూక్యా సుశీలారవీందర్, పీఏసీఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, సెక్రటరీ జనరల్ శ్యాగర్ల పరమేశ్, రాసాల ఐలేశ్, భాస్కర్‌నాయక్ ఉన్నారు.

# వైభవంగా మల్లికార్జునుడి కల్యాణం

- హాజరైన జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి

భూదాన్ పోచంపల్లి, జూన్ 2 : మండలంలోని దోతిగూడెం మల్లికార్జున స్వామి ఆలయంలో భ్రమరాంబ మల్లికార్జున స్వామి కల్యాణోత్సవం ఆదివారం వైభవంగా జరిగింది. స్వామివారికి పట్టు వస్త్రాలు ధరింపజేసి కల్యాణోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. కల్యాణాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు పగిళ్ల రాంరెడ్డి, బాలం మల్లేశ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పగిళ్ల సుధాకర్‌రెడ్డి, నాయకులు ముద్దం సత్యంయాదవ్, గుర్రం అమరేందర్ రెడ్డి, పగిళ్ల లింగారెడ్డి, బుచ్చిరెడ్డి, జంగారెడ్డి, శ్రీశైలం పాల్గొన్నారు.



స్వామివారి కల్యాణోత్సవంలో పాల్గొన్న జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి

# గురువు గుండెల నిండా తెలంగాణ వాదం

- సొంతింట్లోనే అమరవీరుల స్తూపం ఏర్పాటు

తుర్కపల్లి, జూన్ 2 : ఆయన సామాన్య ఉపాధ్యాయుడు. చదువుకునే రోజుల నుంచే తెలంగాణ వాదాన్ని గుండెల నిండా నింపుకున్నడు. పటోళ్ల ఇంద్రారెడ్డి తెలంగాణ ఉద్యమం ప్రారంభించినప్పుడే.. తెలంగాణ గడ్డరా.. రజాకార్లనెదిరించిన అడ్డరా.. అంటూ ఉద్యమ గేయాన్ని రచించి 5 వేల కరపత్రాలు పంపిణీ చేశారు. ఆయనే తుర్కపల్లి మండలంలోని వీరారెడ్డిపల్లికి చెందిన పెసరు లింగారెడ్డి. కేశవరావుజాదవ్, ఆచార్య జయశంకర్, కోదండరాం రచించిన పుస్తకాలు చదివి వారి స్ఫూర్తితో ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా తెలంగాణ ఉద్యమ అవసరాన్ని తెలియజేసిన ఉద్యమకారుడు. అనేక పాటలు, గేయాలు రచించి పాడిన సాహితీవేత్త. సామాన్యులకు తెలంగాణ పటం కూడా తెలియని సమయంలో తుర్కపల్లిలో రెండ్రోజులపాటు ఎండను సైతం లెక్కచేయకుండా సొంత ఖర్చుతో నడిరోడ్డుపై తెలంగాణ రాష్ట్ర పటాన్ని చిత్రించాడు. 2010–11లో ఎందరో తమ ప్రాణాలను తృణపాయంగా త్యాగం చేస్తున్న అమరులను చూసి చలించి వారికి ఏమి ఇవ్వగలమని ఆలోచించి తన సొంతిట్లోనే అమరుల స్తూపాన్ని ఏర్పాటు చేసుకొని నివాళులర్పిస్తూ తన ప్రేమను చాటుకుంటున్నాడు.




తుర్కపల్లిలో తన సొంతింట్లో ఏర్పాటు చేసుకున్న తెలంగాణ అమరవీరుల స్తూపానికి నివాళి అర్పిస్తున్న ఉపాధ్యాయుడు పెసరు లింగారెడ్డి

# ప్రభుత్వ సన్మానం తిరస్కరణ

- వందల మంది ఆత్మబలిదానాలకు కారణమైన కాంగ్రెస్ ఆహ్వానాన్ని తిరస్కరించిన రామనర్సయ్య

ఆత్మకూరు(ఎం), జూన్ 2 : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా మండల కేంద్రానికి చెందిన 1969 ఉద్యమకారుడు, జేఏసీ మాజీ చైర్మన్ మేడి రామనర్సయ్యకు కలెక్టర్ కార్యాలయం నుంచి ప్రభుత్వం తరపున సన్మానించనున్నట్లు శనివారం సమాచారం అందింది. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు కోసం 1969లో జరిగిన తొలిదశ ఉద్యమంలో కాంగ్రెస్ ప్రభుత్వం 369 మంది విద్యార్థులను పొట్టనపెట్టుకోగా, మలిదశ ఉద్యమంలో సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించి విరమించుకోవడంతో 1,200 మంది విద్యార్థుల ఆత్మబలిదానాలకు కారణమైన కాంగ్రెస్ ప్రభుత్వం చేసే సన్మానాన్ని తిరస్కరించినట్లు మేడి రామనర్సయ్య ఆదివారం విలేకరులకు తెలిపారు. హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్లో జరిగిన రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సన్మానాన్ని తిరస్కరించిన మేడి రామనర్సయ్యను తెలంగాణవాదులు అభినందిస్తున్నారు.



మేడి రామనర్సయ్య



యాదగిరిగుట్ట ఎంపీడీఓ కార్యాలయం వద్ద జాతీయ జెండాకు గౌరవ వందనం చేస్తున్న ఎంపీపీ శ్రీశైలం, జడ్పీటీసీ అనూరాధ



రాజాపేట : ఎంపీడీఓ కార్యాలయంలో జాతీయ జెండాకు గౌరవ వందనం చేస్తున్న జడ్పీటీసీ గోపాల్‌గౌడ్, అధికారులు



ఆత్మకూరు(ఎం) : మండల పరిషత్ కార్యాయలంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ మంగమ్మ

# అంబరాన్నంటిన ఆవిర్భావ సంబురాలు

## జిల్లా వ్యాప్తంగా రాష్ట్ర అవతరణ వేడుకలు

జిల్లా వ్యాప్తంగా రాష్ట్ర ఆవిర్భా వ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకొన్నారు. ఆయా ప్రభుత్వ, పార్టీల కార్యాలయాల వద్ద అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీల శ్రేణులు జాతీయ జెండాలను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. అనంతరం అమరవీరులను స్మరించుకున్నారు. ఉద్యమకారులను సన్మానించారు. బీఆర్‌ఎస్ నాయకులు తెలంగాణతల్లి విగ్రహాలకు పూలమాలలు వేశారు. కేకులు కట్ చేసి స్వీట్లు పంచారు. పలువురు మాట్లాడుతూ ఎంతో మంది ప్రాణత్యాగాలు, పోరాటాలతోనే తెలంగాణ రాష్ట్ర సిద్ధించిందని పేర్కొన్నారు. అమరుల త్యాగాలు వెలకట్టలేనివని కొనియాడారు.

– నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, జూన్ 2



ఆత్మకూరు(ఎం) : బీఆర్‌ఎస్ కార్యాలయం ముందు జాతీయ జెండా ఎగురవేస్తూ అమరవీరులకు జోహార్లు అర్పిస్తున్న నాయకులు



ఆత్మకూరు(ఎం) : కేక్ కట్ చేసి సంబురాలు చేసుకుంటున్న బీఆర్‌ఎస్ నాయకులు



తుర్కపల్లి : ఎంపీడీఓ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ సుశీలారవీందర్



బొమ్మలరామారం : తాసీల్దార్ కార్యాలయం వద్ద జెండా ఎగురవేస్తున్న తాసీల్దార్ శ్రీనివాస్‌రావు



బీబీనగర్ : ఎంపీడీఓ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ సుధాకర్‌గౌడ్



బీబీనగర్ : పీఏసీఎస్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి



బీబీనగర్ : తాసీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న తాసీల్దార్ శ్రీధర్



భువనగిరి కలెక్టరేట్ : తాజ్‌పూర్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు శ్రీనివాస్ తదితరులు



భూదాన్‌పోచంపల్లి : బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ చేస్తున్న మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి



చౌటుప్పల్ : ఆర్డీఓ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఆర్డీఓ శేఖర్‌రెడ్డి



చౌటుప్పల్ : ఎంపీడీఓ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎంపీడీఓ వెంకట్‌రెడ్డి



అడ్డగూడూరు : పోలీస్‌స్టేషన్‌లో జెండా ఎగురువేస్తున్న ఎస్‌ఐ నాగరాజు



రామన్నపేట : మండల పరిషత్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ బాలమణీనర్సయ్య



యాదగిరిగుట్ట : జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న యాదగిరిగుట్ట ఆలయ ఈఓ భాస్కర్‌రావు



గుండాల : మండల పరిషత్ కార్యాలయం ఎదుట జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ అమరావతీశోభన్‌బాబు



వలిగొండ : ఎంపీడీఓ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు



మోత్కూరు : మున్సిపల్ కార్యాలయం వద్ద జాతీయ జెండాకు వందనం చేస్తున్న మున్సిపల్ చైర్పర్సన్ గుర్రం కవితాలక్ష్మీనర్సింహారెడ్డి



మోత్కూరు : బీఆర్‌ఎస్ కార్యాలయం వద్ద జాతీయ జెండాకు వందనం చేస్తున్న అధ్యక్షుడు పొన్నెబోయిన రమేశ్, పార్టీ ప్రతినిధులు



భూదాన్‌పోచంపల్లి : తాసీల్దార్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న తాసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి



రామన్నపేట : తాసీల్దార్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న తాసీల్దార్ లాల్‌బహదూర్



మోత్కూరు : తాసీల్దార్ కార్యాలయం వద్ద జాతీయ జెండాకు వందనం చేస్తున్న తాసీల్దార్ రాంప్రసాద్



యాదగిరిగుట్ట తాసీల్దార్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న తాసీల్దార్ వెంకటేశ్వర్లు



చౌటుప్పల్ : మున్సిపల్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు



ఆత్మకూర్(ఎం) : తాసీల్దార్ కార్యాయలంలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న తాసీల్దార్ రవికుమార్, ప్రజాప్రతినిధులు



ఆత్మకూరు(ఎం) : గ్రామపంచాయతీ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎంపీడీఓ నిరంజన్ వలీ



తుర్కపల్లి : బీఆర్‌ఎస్ కార్యాలయం వద్ద జెండా ఎగురవేస్తున్న ఆ పార్టీ మండలాధ్యక్షుడు నరేందర్‌రెడ్డి



బొమ్మలరామారం : ఎంపీడీఓ కార్యాలయం వద్ద జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ సుధీర్‌రెడ్డి



గుండాల : తాసీల్దార్ కార్యాలయం ఎదుట జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న తాసీల్దార్ జలకుమారి



యాదగిరిగుట్ట : జాతీయ జెండాకు గౌరవ వందనం చేస్తున్న ఆలయ అధికారులు